

# చివరి నవ్వు

'రాజాజి'

శంకర్

భగవంతుడు ఉన్నాడా, లేడా, లేక ఈ అణ్వాస్త్రాలను మారణాయుధాలను సృష్టించిన ఈ మానవుడే ఆ భగవంతుని కూడా సృష్టించి తన ప్రయోజనాలకు వినియోగించుకొంటున్నాడా? ఏమో, ఎవరి కెరుక? — అనిపించే సమయం వస్తుంది, ఎవరి జీవితంలో అయినా.

---

"ఏమండీ, ఫ్యూచర్లో ప్రపంచయుద్ధం వస్తుందంటారా?" రేడియో ట్యూన్ చేసుకుని కమ్మనిపాట వింటున్న మాలిని చటుక్కున అడిగిన ఆ ప్రశ్నకు ఉలిక్కిపడ్డాడు సుదర్శనరావు.

కాస్త తమాయించుకుని ఆమెవంక తదేకంగా చూస్తూ, "ఏం అలా అడిగావు?" అన్నాడు.

"ఎందుకంత కంగారు పడిపోతారు? ప్రస్తుత ప్రపంచ పరిస్థితులను గమనిస్తున్న ప్రతివారికీ పెనుభూతంలా ఎదురయ్యే ప్రశ్న ఇదేగా?" అంది మాలిని. నిశ్చలంగా నిద్దుర పోతున్న పిల్లలకేసి ఒక్కసారిచూచి నిట్టూర్పు వదిలి మళ్ళీ తను చదివే పుస్తకంలో మునిగి పోయాడు సుదర్శనరావు. కాస్సేపు కమ్మనిపాట తప్ప మరేం వినిపించలేదా ఇంట్లో.

ఉన్నట్టుండి రేడియో పగిలిపోయేలా పిడుగుపాటువంటి శబ్దాలు వినిపించాయి.

# రాంతీర్థ బ్రాహ్మీ నూనె




(స్పెషల్ నెం. 1) రిజిష్టర్డు
చుండు, వెంట్రుకలు రాలుట మాన్పి, వెంట్రుకలను పట్టువలె మృదువుగాను, కాంతిగాను నల్లగాను చేయు అమూల్యమైన హెయిర్ టానిక్. ఇది మెదడును చల్లబరచి, జ్ఞాపకశక్తిని పెంపొందించి కండ్ల వేడిమి, నిరంతర శిరోబాధ తగ్గించును. హాయిగా నిద్రపట్టించును.

రాంతీర్థ హెయిరాయిల్ పెద్ద సీసా: రు. 4/50, చిన్నసీసా: 2/25.

యోగాసన చార్టు — సచిత్రమైన మా యోగాసన చిత్రపటంలో చూపిన వివిధ యోగాసనముల నిరంతర అభ్యాసము వల్ల ఆరోగ్యకరమైన మంచి శరీరదార్ఢ్యత పొందండి.
పోస్టేజితో ధర రు. 3/—లు మాత్రమే.


## శ్రీ రాంతీర్థ యోగాశ్రం
దాదర్, బొంబాయి — 14.





# ఎక్కువ గాలి...
... తక్కువ కరెంటు ఖర్చు

ఒకటో రకమైన నిర్దుష్టంగా పనిచేసేలా డిజైను చేయబడిన గణేశ్ డిలైట్ పంకాలు ఏమీ చార లేకుండా ఎక్కువ గాలిని పని చేస్తాయి. 36", 48", 56" మరియు 60" సైజులలో లభించే, పొడుగైన గణేశ్ డిలైట్ పంకాలకు దిట్టమైన నిర్మాణము, చూడ ముచ్చటైన డిజైను మరియు అందమైన ఫినిష్ కలవు. వీటి రెక్కలను అమర్చటం ఎంతో సులభము!



# గణేశ్
డిలైట్ పంకాలు

గణేశ్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్
64/65, [illegible] రోడ్, న్యూ ఢిల్లీ-16
ఆంధ్రకు ఏజెంట్లు
మధుర సౌత్ ఇండియా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్.
విజయవాడ అండ్ సికిందరాబాదు.
మద్రాసు సేల్స్ డిపో
నెం. 2, తంబుచెట్టి వీధి, మద్రాసు—1. (ఫోన్ నెం. 21680)
JWT|GF. 2121-A


# చివరినవ్వు

పాటకు అంతరాయం కలిగింది.

"అబ్బబ్బ! ఆపేద్దూ ఆ రేడియో" అన్నాడు విసుగ్గా, చదివే చదివే పుస్తకం మూసేస్తూ.

"ఇంతమాత్రానికే రేడియో ఆపెయ్యటం ఎందుకండీ? ఈ అంతరాయం ఎప్పుడూ ఉంటుందా? అదిగో అయిపోయింది. వినండి ఎంతకమ్మగా వినిపిస్తుందో పాట" అంది మాలిని.

కానీ సుదర్శనరావు ఊరుకోలేదు. తనేవచ్చి రేడియో స్విచ్ ఆఫ్‌చేసివేశాడు. మళ్ళీ ఒక్కసారి నిద్దరపోయే పిల్లలవంక చూచి భార్యవంక చూశాడు. ఆమెకూడా అప్పుడు అతడివంకే చూస్తున్నది. "ఎందుకండీ, అలా భయం భయంగా ఉన్నారు?" అంది.

"ఏమిటే ప్రశ్నలు? మాట్లాడకుండా ఇక పడుకోలేవూ?" అని విసుక్కున్నాడు సుదర్శనరావు తనపక్కమీదికి దారితీస్తూ.

"ఎందుకండీ అలా విసుక్కుంటారు? ఇంతకీ నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారుకారు" అంది అనునయంగా మాలిని. సుదర్శనరావు మంచంమీద పడుకోబోతూ ఒక్కసారి వెనక్కు తిరిగి మాలినిని చూశాడు. "మాలినీ, ఎందుకడిగావీ ప్రశ్న—ఈనాడు?" అతని కంఠం రుద్ధమయిపోయింది. కళ్ళనీళ్ళపర్యంతం అయిపోయాడు. మాలిని ఈ హఠాత్పరిణామానికి కంగారు పడ్డది. నిజంగానే ఆ ప్రశ్న తను ఎందుకడిగినట్లు? యుద్ధంవస్తే తనకేం, రాకుంటే తనకేం. అనవసరంగా భర్తమనస్సు కష్టపెట్టానే అని నొచ్చుకుంటూ కూర్చున్న చోటునుంచి లేచి భర్తవద్దకు నడిచివచ్చింది. సుదర్శనరావుకు మాలిని దగ్గరవుతున్నకొద్దీ ఏడుపు ఎక్కువైపోయింది. పసిపిల్లాడులా ఆమెను కౌగలించుకొని ఆవురని ఏడ్చేశాడు. మాలినికిదేమీ అర్థం కాలేదు. మాలినికే ఆనేమిటి, ఎవరికి మటుకు ఏం అర్థమవుతుంది? యుద్ధం వస్తుందా, రాదా అని ఆమె అడగటమేమిటి? ఈయనిలా ఆడపిల్లలా వలవలా ఏడవడమేమిటి?

* * * *

సుదర్శనరావు చిన్నవయస్సులోనే ఉన్నత పదవి పొందిన కొందరు అదృష్టవంతుల్లో ఒకడు. పదవిఫలానా అని చెప్పడం ఇప్పుడంత అవసరంకాదు కాని మొత్తం మీద దేశం బాగోగులు చూడ్డానికీ, దాని పురోగమనానికి కావలసినపనులు చెయ్యడానికీ అవసరమైన ఓ శాఖలో ఉన్నతోద్యోగి అని మాత్రం తెలుసుకుంటే చాలు. అంతేగాక దేశపు పాలనావ్యవస్థలోని ఒక కీలకస్థానంలో ఉన్న ఈయనకు దేశీయ విదేశీయ పాలనా వ్యవహార రహస్యాలు చాలా తెలుసు.

అణ్వాయుధాలనూ, రాకెట్లనూ విపరీతంగా ప్రోగుచేసుకున్న కొన్నిదేశాల చర్యలు ఎప్పటి కప్పుడు ఇతనికి తెలిసే అవకాశాలున్నటువంటిది అతని ఉద్యోగం.

* * * *

కాస్సేపు దంపతులిద్దరూ స్థిమిత పడ్డారు. సుదర్శనరావు పడుకున్న పిల్లలవంక మళ్ళీ చూడ్డం ప్రారంభించాడు.

"ఎందుకండీ వాళ్ళవంక అలా దిగులుగా చూస్తారు?" మాలిని కీడు శంకించినట్లు అడిగింది.

సుదర్శనరావు ఉస్సురని నిట్టూర్చాడు. "ఏం చెప్పమన్నావు మాలినీ"—ఏదో చెప్తా డనుకుని ఆమె చెవులప్పగించిందే కాని అతడేం చెప్పలేదు చాలాసేపటివరకూ. రెండు చేతుల్లోనూ తలపట్టుకుని పందిరిమంచంమీద అలాగే కూర్చున్నాడు. మాలిని అతడి వీపు మీద చెయ్యి వేసింది.

"యుద్ధం వస్తుంది మాలినీ." అతడిగొంతు అతడికే వింతగా వినిపించింది!

"రానీండి. వస్తే వస్తుంది. ఇదివరకు ఎన్ని యుద్ధాలు రాలేదు గనుక? అలాగే ఇదీ వస్తుంది. వచ్చి, వచ్చినట్లే పోతుంది." తేల్చిపారేసింది మాలిని.

"ఊహు. ఈమారు వచ్చే యుద్ధం ఇదివర కటి యుద్ధాల్లాంటిది కాదు మాలినీ. అది ప్రపంచాన్ని చుట్టబెట్టి ఎక్కడా ఒక్కప్రాణి అన్నది లేకుండాచేసి పారేస్తుంది" అంటూ సుదర్శనరావు వణికిపోయాడు, ఆమాటలకంటే అందులోని భావ తీవ్రతకు.

"పోనీండి. అంతా ఒక్కసారిపోతే విక్కేలేదు. అప్పటికన్నా పోతుందికదా ఈ పాడు యుద్ధం విరగడై."

"పోదు. అప్పటికీ పోదు. బహుశా ఈ ప్రపంచాన్నే మటుమాయం చేసివేయవచ్చు."

"ఎందుకీయుద్ధం? భూమినే మారణం చేసివేయగల ఈయుద్ధాన్ని ఎవరు ఎవరిమీద చేయమన్నట్లు?"

"ఏం చెప్పమన్నావు! ఇది చెప్పకూడని రహస్యం. కాని మరో కొన్ని గంటల్లోనే ఎవరికీ ఏ రహస్యమూ అన్నది ఉండదు. అంతా, అణు బాంబులు సృష్టించి పెంచిన వారితో సహా అందరం అణువుల్లో లీనమైపోతాం. ప్రళయం, దీన్ని కల్పించినవారూ, నిర్వహించినవారూ ఎవరు కూడా కనీసం ఆ ప్రళయాన్ని చూడడానికైనా మిగలకుండా మారణమైపోతారు."

"అందుకా పిల్లలవంక అలా చూస్తూ ఇద్దైపోతున్నారు ? కానీండి. ఆ భగవంతుడన్న వాడు లేడూ?"

"భగవంతుడు ఉన్నాడో లేడో—లేక ఈ మనిషే, ఈ ఆటంబాబుల్నీ, మారణాయుధాల్నీ సృష్టించిన ఈపాడుమనిషే అభగవంతుణ్ణికూడా సృష్టించాడేమో ఎవరికెరుక?"

"అలా అనకండి. మనిషి తన ఘనతను చూచు కొని ఎంతపొంగినా చివరకు భగవంతుడనే వాడు ఇతని చేతకానితనాన్ని వ్రేలెత్తిచూపి పకపక నవ్వుతాడు."

"ఏమో ! ఇప్పుడు వీళ్ళు నవ్వుతున్నారు కదా, మనుషుల్ని మట్టిబొమ్మలకన్నా కనా కష్టంగా భావిస్తూ" అని మూతిముడుచుకుని ప్రక్కమీద వ్రాలాడు సుదర్శనరావు.

ఇంతలో బయటవాకిలి దగ్గర ఎవరో వచ్చి నట్లు తలుపుగంట మ్రోగింది.

"ఎవరండీ, వేళాలేదు పాళాలేదు" అని విసుక్కుంది మాలిని.

"నేననుకుంటూనే ఉన్నా, వస్తారని" అంటూ సుదర్శనరావు వచ్చినవారిని ఆహ్వానించి మాట్లా డ్డానికని గదిలోంచి వెళ్ళిపోయాడు.

• • •

సుదర్శనరావు ఆ వచ్చినవారితో చాలాసేపే మాట్లాడి పడకగదిలోకి వచ్చాడు. మాలిని ఇంకా నిద్దురపోలేదు. సుదర్శనరావు ముఖంలో కత్తివాటు వేస్తే నెత్తురుచుక్క లేదు.

"మాలినీ, మనం వెళ్ళిపోవాలి" అన్నాడు. ఆ ధ్వని నూతిలో పడ్డవాడినుంచి వచ్చినట్లుంది.

"ఎక్కడికండీ?" అని ఆశ్చర్యంగా అడిగింది మాలిని.

"ఎక్కడికో అడక్కు. బహుశా దేవుడి దగ్గరకేమో. పద. పిల్లల్ని లేపు. వూ. త్వరగా కానీ. క్షణం ఆలస్యం చేస్తే అణ్వాయుధాలకు బలై బుగ్గై పోవచ్చు. ఊ. కానీ. ఇంకా అలా నిలబడ్డావేం?" అని త్వరగా ప్రయాణం చేశాడు. కొద్దిక్షణాల్లోనే ఆకుటుంబం తమ కార్లో విమానాశ్రయాన్ని చేరుకుంది.

"ఎక్కడికండీ ఈ విమానయానం?" అడక్కుండా ఎంతసేపని ఊరుకోగలదు మాలిని?

"స్వర్గానికి, అలాంటిదంటూ ఓటుంటే." ముఖం ముకిళించుకునే ఓ చిన్నవవ్వు నవ్వాడు సుదర్శనరావు.

ఇంతలో ఓ వ్యక్తి ఆదరాబాదరా వీరికారు దగ్గరకువచ్చి, "క్షమించండి. మనం అనుకున్న విమానం ఇప్పుడే ఎగిరి వెళ్ళిపోయింది. మీరు వచ్చేదాకా దాన్ని ఆపడానికి వీల్లేకపోయింది—" అన్నాడు.

"ఏం—ఎందుచేత?" చిరుకోపంలోనే కం గారుపడుతూ అడిగాడు సుదర్శనరావు.

"కారణాలు విపులంగా మాట్లాడుకుందాం. ఇంటికి పదండి."

సుదర్శనరావు చాలా చికాకుపడుతూ, "మరో విమానం ఏమీ దొరకదా?" అన్నాడు.

"ఊహు. మరోక్షణం ఆలస్యమైతే ఆ విమానమే ఆగిపోయేది. మీకు తెలియందేముంది? ఇప్పుడో, మరోక్షణంలోనో యుద్ధం ఆరంభం కావచ్చునట. అందుచేత విమానాలన్నీ ప్రభు త్వానికి స్వాధీనమయిపోయాయి."

ఈమాటలు వింటూనే మాలిని "యుద్ధం వచ్చేస్తోందా?" అని స్పృహతప్పి పడిపోయింది.


# నెర్విటాల్

నరముల బలహీనతకున్నూ, రక్త పోటునకున్నూ రామబాణము. అను భవ యుక్తముగా చేయబడినది.

**8 ఔ సీసా 5-75 పోస్టేజి 1-75**

**ఇండియన్ మెడిసిన్ హౌస్,**

విజయవాడ-2.


## నారసింహ లేహ్యం

బంగారు చేరినది. మేహము, నిక్కాక, నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బల మును, రక్తవృద్ధిని కలిగించును.

20 తు డబ్బీ రు. 3-8-0.

## రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచ నమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు.1-4-0; పోస్టేజి రు.1-1-0. మా క్యాటలాగు, కాలండరు ఉచితం. పి. సి. వి. అండ్‌కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.






దొంగలనుండి, క్రూరమృగములనుండి మిమ్ము రక్షించుకోండి. వనభోజనములు, యాత్రలు, నాటకములకు చాలా ఉపయోగ మైనది. ఆటోమేటిక్ ఆరు తూటాలుగలది. తేలికైనది. దీని పెద్దశబ్దము, ప్రకాశమైన మంట మిమ్ము ఆపదలనుండి రక్షించును.

| | | | |
|---|---|---|---|
| నెం. | 333 | 444 | 555 |
| ధర రు. | 6 | 8 | 13 |

25 తూటాలు ఉచితం: ఆపైన ప్రతి 100 తూటాలు రు. 3. లెదరు కేసు రు. 4. పోస్టేజి రు. 2. లైసెన్సు అవసరం. ఒకే ప్యాకింగులో రెండు రివాల్వర్లు తెప్పించుకున్న పోస్టేజి, ప్యాకింగు ఉచితం.

**BHARAT COMMERCIAL STORES (APW) JULLUNDUR CITY.**




# చివరినవ్వు

అవును మరి. యుద్ధం వస్తుందని తెలుస్తే ఎంతమందికి స్పృహ తప్పదు? పరీక్షార్థం ప్రేలుస్తున్న అణ్వాయుధాలే ప్రపంచ వాతావరణాన్ని కలుషితంచేసి వేస్తున్నాయనీ, అవి ప్రాణికోటిమీద ఊహించరాని దుష్ఫలితాలను కలుగచేస్తున్నాయనీ, ఈమారు యుద్ధమే అంటూవస్తే అది అణుయుద్ధం అయితీరుతుందనీ, ఆయుద్ధంలో ప్రాణం అంటూఉన్న ఏ వస్తువూ తప్పించుకోలేదని కాస్త కూస్త జ్ఞానం ఉన్న ప్రతివారికీ తెలుసాయె.

ఆ విమానాశ్రయంలో దిగడానికి ఓ విమానం అనుమతికోరుతూ ఆకాశంలో తిరగడం గమనించిన ఆవ్యక్తి కంగారుపడ్డాడు. "అది ఇప్పుడు బయల్దేరివెళ్ళిన మన విమానం లాగుందే! దీన్నికూడా వెళ్ళనీలేదన్నమాట" అని త్వరత్వరగా అంగలువేసుకుంటూ వెళ్ళిపోయాడు. సుదర్శనరావు ఇక అక్కడ ఆగలేక పోయాడు. మాలినివంక చూశాడు. ఆమె కొంచెం కదిలింది. ఫరవాలేదనుకున్నట్లు ఓ నిట్టూర్పు విడిచి ఇంటికి తిరిగి పోవడానికి కారుస్టార్టుచేశాడు. ఇంతలో విమానం క్రిందికి దిగడం, అందులో వచ్చినవారు ఓ కారుమీద బయల్దేరడం జరిగింది. కొద్దిక్షణాల్లోనే ఆకారు సుదర్శనరావు కారును దాటి కొంత దూరంపోయి ఆగిపోయింది. సుదర్శనరావు కారును ఆగమన్నట్లు ఆ కారుడ్రైవరు చేసిన సంజ్ఞలను గమనించిన సుదర్శనరావు తన కారును ఆకారుప్రక్కకు తీసుకువెళ్ళి ఆపాడు. ఆకారులో తనశాఖకు సంబంధించిన మంత్రి ఉన్నారు.

"హల్లో, మిస్టర్ సుదర్శనం, మీకోసం కబురంపుదాం అనుకుంటున్నాను. మీరే కనిపించారు! ఏం ఇలా అర్ధరాత్రప్పుడు విమానాశ్రయానికి వచ్చారేం?" అన్నారు ఆ కారులోనుంచే మంత్రి. సుదర్శనరావుకు ఏం చెప్పాలో తోచింది కాదు. ఇంతలో మంత్రిగారే కల్పించుకుని, "అన్నట్టు మీ చెల్లెలు వస్తుందని చెప్పారు కదూ ? ఆమెను రిసీవు చేసుకోడానికి వచ్చారా?" అన్నారు. సుదర్శనరావు మరేం మాట్లాడలేక మూలిగాడు. మంత్రి ఇతనికారులోకి చూచి, "ఫామిలీవంతా కూడా తీసుక వచ్చారే? సరే వారి నింటి దగ్గరవిడిచి నా బసకు రండి" అన్నారు. వారి కారు స్టార్టయి వెళ్ళిపోయింది. సుదర్శనరావు తనకారును ఇంటిత్రోవ పట్టించాడు.

ఇంటికి వెళ్ళేటప్పటికి మాలిని కొంత స్థిమిత పడ్డది. తననూ, పిల్లలనూ ఇంట్లో దిగవిడిచి వెళ్ళిపోతున్న సుదర్శనరావు వంక జాలిగా చూస్తూ, "ఏమండీ, ఏమిటిదంతా? నాకంతా అయోమయంగా ఉంది. అసలు

నంగతి ఏమిటో చెప్పరూ?" అని ప్రాధేయ పూర్వకంగా అడిగింది. సుదర్శనరావు చెప్పడమా, మానడమా అనే ఆలోచనలో పడ్డాడు కాసేపు. చివరికి "మాలినీ, మనల్ని దేవుడు చిన్నచూపుచూచాడు. ఒక్కక్షణంలో ప్లేన్ తప్పిపోయింది. లేకుంటే మనం ఈ యుద్ధ ప్రమాదాన్నుంచి తప్పించుకు పోగలిగేవారం. రేపు, సరిగా, మధ్యాహ్నం పన్నెండుగంటలకు యుద్ధం ప్రారంభం కాబోతున్నదని నమ్మకమైన వార్తలు అందాయి ప్రభుత్వానికి. ఇప్పటి యుద్ధం అంటే ఏమిటో తెలుసుగా? ఎవరిదేశంలో వారు ఓ చిన్నగదిలో కూర్చుని మీటనొక్కితే చాలు-మారణాయుధాలను మోసుకొని అనుకున్నచోటుకు రాకెట్లు ఎగిరివెళ్తాయి. వారు కోరిన దేశం సర్వనాశనం అవుతుంది. ఇలాటి రాకెట్లు మనదేశం మీదికి కూడా వస్తాయని రూఢివార్త. మనమంచికోరి కొందరు మిత్రులు ఎక్కడో ఎవరికీ తెలీకుండా పడిఉన్న ఒక దీవిమీద, ఈయుద్ధం అయిపోయి, వాతావరణం శాంతించే వరకూ గడిపివేయడానికి అన్నిఏర్పాట్లూ చేశారు. నామీదుండే అభిమానంకొద్దీ మన కుటుంబాన్ని కూడా ఆదీవికి తీసుకుపోతామని మాటఇచ్చారు. కాని, దైవనిర్ణయం వేరుగా ఉంది. మనం ఇంక ఆ దీవి చేరుకోలేం. అందరితోబాటు మనమూ నాశనం కావాలి ఇక్కడే" అన్నాడు.

మాలిని ఏం మాట్లాడ లేకపోయింది. కాసేపటికి "కానీండి. జరిగిందేదో జరిగిపోయింది. పెద్దలు చెప్పినట్లు అంతా మన మంచికే వస్తుంటుంది. మనం ఆదీవికి వెళ్లడం బహుశా భగవంతుడికి ఇష్టం లేదేమో!" అన్నది.

"అంతేలే. చివరికి అంతకన్నా ఎక్కువ ఏం అనుకుంటాం! అయినా నాది చాలా తప్పు. నా దేశప్రజలంతా మరోకొన్ని గంటల్లో నల్లుల్లా మాడిపోతారని తెలిసి నేనూ, నా కుటుంబమూ మాత్రం బ్రతికి బాగుండాలనుకునేంత స్వార్థం నాకెందుకు వస్తుందా? ఇక్కడే ఉండి నేను చెయ్యవలసిన పనులు చాలా ఉన్నాయి. పరిస్థితులను ఎదుర్కొని వాటి పరిష్కారానికి పాటుపడకుండా పారిపోజూడటం నాలాటివాడికి తగనిపని. అందుకే అలా జరిగిందేమో! నిజమే. నువ్వన్నట్లు ఇదీ ఒకందుకు మనమేలుకే జరిగి ఉండచ్చు. అవసరానికి లేకుండా పారిపోయాడనే అపఖ్యాతి తప్పుతుంది" అంటూ పకపకనవ్వడం మొదలెట్టాడు. మాలిని విస్తుపోయింది. ఇతడికి పిచ్చిగాని ఎక్కలేదు కదా అన్న అనుమానం తగిలినట్లు చూచింది.

"లేదు, మాలినీ, నాకు పిచ్చి ఎక్కలేదు. అపఖ్యాతి అన్నమాటకు నాలోనాకే నవ్వు వచ్చింది. ఖ్యాతీ, అపఖ్యాతీ నిర్ణయించడానికి రేపు పన్నెండుగంటలు దాటాక ఎవరూ బ్రతికి ఉండరు ఈ భూప్రపంచంమీద. వస్తా" అంటూ వెళ్ళిపోతున్న అతడికి "దేవుడుండడూ" అని మాలిని అన్నమాట సరిగా వినపడలేదు.

ఇక మాలినికి నిద్రరాలేదు. అలాగే ఆలోచిస్తూ మిగిలిన రాత్రంతా గడిపేసింది. తెల్లవారినా భర్త ఇంటికి తిరిగి రాలేదు. యాంత్రికంగా కదిలివెళ్ళి రేడియో పెట్టింది. రేడియో వార్తలు చెప్పడం ప్రారంభించింది.

"ఈ తెల్లవారుజామున సుమారు 4 గంటల ప్రాంతంలో ఎక్కడో తెలియనిచోట బ్రహ్మాండమైన కోబాల్టుబాంబు పరీక్షార్థం ప్రేల్చారు. ఇది ఎవరు (ఏదేశం) పేల్చిందీ కూడా తెలియరాలేదు. ఈ ప్రేలుడు ఫలితాలు మహాదారుణంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల అంచనా అని ఇప్పుడే అందిన వార్త. పూర్తి వివరాలింకా అందలేదుకాని, సముద్రంలో ఎవరూ చెప్పలేనిచోట ఓ దీవిమీద ఈ బాంబు ప్రేలినట్లు, ఆ దీవి నామరూపాల్లేకుండా అనంతంలో కలిసిపోయినట్లు, బాంబుప్రేలిన ఫలితాలు ఊహించినదానికన్నా దారుణంగా ఉన్నట్లు అభిజ్ఞవర్గాలు ఊహిస్తున్నాయి. పూర్తి వివరాలకోసం ఎదురు చూస్తున్నాం.

"ఇది ఇలాఉండగా అనుకున్నదానికన్నాముందు దేశం యుద్ధప్రమాదాన్ని ఎదుర్కోవలసి ఉంటుందని ప్రభుత్వ అంచనా. ఈ సందర్భంలో మనప్రధాని, రక్షణమంత్రి ఈ ఉదయం 8—00 గంటలకు దేశప్రజలకు ఓ విజ్ఞప్తి చేయనున్నారు. ఆకాశవాణి అన్ని కేంద్రాలూ ఈ విజ్ఞప్తిని ప్రసారం చేస్తాయి."

ఇంతలో బయట కారు ఆగిన చప్పుడు విని రేడియో వదిలి వెళ్లింది మాలిని. సుదర్శనరావు నీరసంగా అడుగులు వేసుకుంటూ ఇంట్లోకి వచ్చాడు. ఏదో దుర్వార్త చెబుతాడని ఎదురు చూస్తున్నది మాలిని.

"మాచెల్లెలు రావడం లేదు. ఇదిగో టెలిగ్రాం వచ్చింది" అని జేబులోనుంచి టెలిగ్రాం కవరు తీసి ఇచ్చాడు. ఇంతలో నౌకరు కాఫీ పట్టుకు వచ్చాడు. అది సేవిస్తుండగా ఎందుకని అడిగింది మాలిని. "దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడిందని ప్రయాణ సాధనాలన్నీ ప్రభుత్వం వశం చేసుకుంది. ప్రజలెవరూ తమ ప్రయాణాలకోసం ఈ సాధనాలు వినియోగించుకోకూడదు. ఇవన్నీ దేశీయ సేవల కొరకు వినియోగపడతాయి."

"అంటే?"

"ప్రతి ఊరికీ సైనికులు వెళ్తారు. ప్రజలకు రక్షణసాధనలు కల్పిస్తారు."

"బాగుంది! ఓమూల యుద్ధం వస్తుందని చెబుతున్నారు. మరోమూల సైనికులంతా ప్రజలకు రక్షణసాధనలు కల్పించడానికై వెళ్తారని చెబుతున్నారు. మరి ఈయుద్ధం చేసేదెవరు? శత్రువులు మన దేశం ఆక్రమించకుండా చూచేదెవరు?"

"ఎవరూ ఎవరితోనూ యుద్ధంచేసే పని లేదు. ఎక్కడో కూచుని ఎవరో మీట నొక్కితే **పడవలసినచోటికి** మారణాయుధా



శ్రీ అంజయ్య బి ఇ (ఎలెక్ట్రికల్) వీరు ఎలెక్ట్రికల్ **ఇంజనీరింగులో** ఉన్నత విద్యకొరకు **అమెరికా** వెళ్లారు. ఈయన **సికింద్రాబాద్, అజంతా టాకీస్ ప్రొప్రయిటరు శ్రీ** అత్తిలి స్వామిగౌడ్ **కుమారుడు.**

## ఆదాయము కావాలంటే



ఇంటింటా కుట్టు పనినేర్చి మీ సొమ్ము ఆదాచేయండి. నేర్చుకొనుటకు ప్రత్యేక గ్రంథం — అందరు టైలర్స్. రు. 5/—

266 పే. 180 బొమ్మలు, అందమైన ఫుల్ క్యాలికో బైండు. బేతాయింపు రు. 3—50. కత్తిరింపులు రు. 1/—. రహస్యబోధిని రు. 0—62. పులిజూదము రు. 0—25. ఈ 5. తెలుగు వి. పి. అదనము.


జి. పున్నారావుచౌదరి,
మోపర్రు, తెనాలి తాలూకా.

## తాంబూలములకు
యాలకా-యి,లవంగము యిప్పుడు అక్కరలేదు.

# రూచి

సుగంధ ద్రవ్య సముదాయము.
పచ్చకర్పూరం, కుంకుమ పువ్వు చేర్చబడినది.
అన్ని కిరాణా కొట్లలో దొరుకును.
కిళ్లీకొట్లలో వాడబడుచున్నది.
¼ పౌ. రు. 3—25, పోస్టేజి అదనం.
నానాకాస్మటిక్సు, విజయవాడ—2.

# తెలుసుకొని బాగుపడండి!





దాంపత్యసుఖాలు అనుభవించుచు కూడ, ఆపరేషను, మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోడానికి ప్రపంచంలోని పెద్ద డాక్టర్లు కనిపెట్టిన, నవీనమైన 60 మార్గాలు "**సంతానము**" అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనప్పుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, ప్రమాదాలు లేకుండా, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను రోగాలు లేకుండా, పుష్టిగా ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చు లేకుండా పెంచే మార్గాలు, అవసరమైన చోట్ల, బొమ్మలతో సహా ఏ.ఎస్.మూర్తి, ఎం.ఏ. వారు 'సంతానము' అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వగ్రంథం. మీరు చదివితీరవలసిన పుస్తకం. వెల రూ **3.50** పోస్టు ఖర్చులు ఉచితం. దేశసేవ ప్రచురణలు, అశోకనగరు, ఏలూరు, ఆంధ్ర కు ఉత్తరం వ్రాస్తే మీకు కూడ ఒక పుస్తకం వెంటనే వి.పి. పోస్టు ద్వారా పంపబడును...

# క్రొత్త పెద్ద డబ్బా
# కొల్గేట్ బేబీ పౌడరు

ఎక్కువ పౌడరు...
ఎక్కువ పొదుపు...
సులభంగా పెట్టగల
క్రొత్త మూత!






పసిపాప యొక్క
లేత చర్మమునకు
ఉపశమనము కలిగించును!

CBP-6-2 TEL.


# చివరి నవ్వు

లన్నీ మోసుకుపోతాయి రాకెట్లు."

"ఏడిశాయి. అనుకున్నచోటుకి పోలేక ఎన్ని ఫెయిలుకావడం లేదీమధ్య?"

"అలా అనకు మాలినీ. ఇది ఎంతో పరిశోధన మీద 'పర్‌ఫెక్టు' చేశారు. నిమిషాల ప్రకారం మిల్లీమీటరు తేడా లేకుండా వాలగలవు ఆ రాకెట్లు. అందుకే—" ఏదోచెప్పబోయి ఆగిపోయాడు.

"ఏమిటి చెప్పబోతూ ఆగిపోయారు?"

"ఏం లేదు చెప్పినా ఒక్కటే. చెప్పకపోయినా ఒక్కటే. ఈరోజు 12—00 గంటలతర్వాత ఈ భూమ్మీద ఎవరుంటారు, ఎవరు ఉండరు అనేదే సమస్య. బహుశా అంతా నాశనం కావచ్చు."

"మనది తటస్థ దేశం అంటారు కదా. మనకెందుకీ యుద్ధ భయం?"

"ఈ ప్రపంచంలో ఒక్క అంగుళంనేల మిగల్దు యుద్ధం ప్రారంభమైన కొద్ది క్షణాల తరువాత. తటస్థం అయినా, కాక పోయినా అణ్వాయుధాల బారినుంచి తప్పించుకోగలదేశం అంటూ బహుశా ఉండబోదు. రాకెట్లు మన దేశం మీదికి కూడా పంపబడుతాయని రూఢివార్త అందింది."

ఉన్నట్టుండి కారుమేఘాలు క్రమ్ముకు వచ్చాయి. మరుక్షణంలో ఉరుములు మెరుపులతో కుండపోతగా వర్షం ఆరంభమైంది.

"ఇదేమిటి వాతావరణం ఇలా మారిపోయింది ఇంతలో" అన్నాడు సుదర్శనం.

"ఏకోబాల్ట్ బాంబు ఎవడు ప్రేల్చుకున్నాడో?" విసుగ్గా అంది మాలిని. పిల్లలు "డాడీ, వర్షంగా ఉంది. ఈవాళ బడికివెళ్లం" అంటూ వచ్చారు.

"సరే. పోయి ఆడుకోండి" అని వారిని పంపించి "ఇంకేం బడి? మధ్యాహ్నం 12—00 గంటలు దాటితే అంతా ఒకే బళ్లోకి పోతాం" అని గొణుక్కున్నాడు.

మాలిని లేచి నించింది. "ఎక్కడికీ వెళ్లం. ఏమీ జరుగదు. యుద్ధం రాదు. యుద్ధోన్మాదులు నశిస్తారు" అంది ఎవరో అనిపించినట్లు.

సుదర్శనరావు ఆమెవంక తెల్లబోయి చూచాడు. ఆమె కళ్లు మెరుస్తున్నాయి. స్త్రీ, ప్రకృతి, శక్తిస్వరూపిణి. ప్రకృతి నాశనం కావడానికి శక్తి కారణమవుతుందా? మాలినిలో అప్పుడు ఏదో వింతశక్తి గోచరించింది సుదర్శనరావుకు. అతని తల తిరిగిపోయింది.

• • •

మధ్యాహ్నం 12—00 గంటలైంది. సుదర్శనరావు ఇంట్లో లేడు. ఆఫీసుకు వెళ్లాడు. మాలిని రేడియో స్విచ్‌వేసింది. అది వెలగ లేదు. స్విచ్ ఆఫ్‌చేయబోయింది. భూనభోంతరాళాలు

బ్రద్దలయ్యే శబ్దంతో రేడియోలోనుంచి పెద్ద వెలుగు వచ్చింది. మాలిని భయపడలేదు. రేడియో స్విచ్ ఆఫ్‌చేయలేదు. లక్కబొమ్మలా అలా చూస్తూ కూర్చుండిపోయింది గుడ్లప్పగించి.

భూమ్మీద సూర్యుడే పడబోతున్నాడో భూమే తనతావు తప్పి మరోగ్రహాన్ని ఢీకొన బోతుందో. కళ్లు మిరుమిట్లుగొలిపే వెలుగు, తుఫానుగాలివేగాన్ని మించి రంయ్‌మని చెవులు చిల్లులుపడేలాగా గాలి వినురు, జలాజంత్రంగా వర్షం. మానవుడు ప్రకృతిని నాశనంచేయ బూనాడు. అతడు సృష్టించిన వింత శక్తులు విజృంభించాయి. మాలిని, ఒక్క మాలినే అనే మిటి, మానవులంతా అచేతనులైపోయారు ఆ క్షణంలో.

• • •

మర్నాడు—మర్నాడన్నది మళ్ళీ ఉంటుందని అనుకోలేదు, ఎవరూను. కానీ ఉన్నది. కనీసం కొన్ని దేశాల్లో అన్నా ఉన్నది. వాతావరణం కలుషితంగా ఉన్నప్పటికీ యథాప్రకారం తెల్లవారిందామర్నాడు ఈదేశంలో. ఉరుములూ, మెరుపులూ, గాలీ వానా ఏమి తగ్గలేదు.

**అంకితం**

*ఇటీవల బెల్‌గ్రేడ్‌లో సమావేశమైన తటస్థ దేశాలకు ఈ కథ అంకితం చేస్తున్నాను.*

రచయిత

బహుశా అది ఎప్పటికి తగ్గుతుందో ఎవరూ ఇప్పట్లో చెప్పలేరేమో కూడాను. కానీ ఆకాశవాణి మామూలుకు భిన్నంలేకుండా ఆనాడు ఉదయంకూడా వార్తలు వినిపించింది.

“భారత ప్రజలకు శుభాకాంక్షలు. అనుకోని సంఘటనవల్ల భారతదేశం అణ్వాయుధాలకు బలికాకుండా ఉండిపోయింది. ఈదేశంతోపాటు మరికొన్ని తటస్థదేశాలు కూడా వీటి బారికి గురికాలేదు. ఆదేశాల ప్రజలందరికి కూడా భారతప్రజలు శుభాకాంక్షలు అందజేస్తున్నారు. కానీ ప్రపంచం చాలాభాగం నాశనం అయిందని చెప్పడానికి, మనదేశంలో కాకపోయినా చుట్టుపట్ల అణ్వాయుధాలు ప్రేలినందున తటస్థ దేశాలకూ జరుగబోయే వాతావరణం ప్రమాదాలగురించిన దుర్వార్త లెలాఉంటాయో చెప్పడానికి భీతావహంగా ఉంది. పూర్తివివరాలు వినండి:

“అణ్వాయుధాగారాలైన కొన్ని యుద్ధోన్మాదదేశాల అధినేతలు ప్రపంచప్రజల ఘోషపెడచెవిని బెట్టి యుద్ధం తలపెట్టారు. ఇలాంటి అన్నిదేశాలూ ఈనాటి పంచమాంగ దళచర్యలు వినియోగించుకొని నిన్నటిమధ్యాహ్నం సరిగా పన్నెండుగంటలకు, అంటే ఇంచు మించు అన్నిదేశాలూ ఒకేసారి, తాము తమ శత్రురాజ్యాలనుకున్నవాటి మీదికి రాకెట్ల ద్వారా అణుబాంబులు పంపడానికి ఏర్పాట్లు చేసుకున్నాయి.

“నిన్న రాత్రి ఒకవిచిత్రం జరిగింది. ఇప్పటికీ పేరుతెలియని ఒక దేశం (బహుశా ఇక ముందు కూడా తెలియదేమో), ఇంతవరకూ కనీ వినీ ఎరుగని ఒక ఆయుధాన్ని సముద్రంలో తమ ఇదివరకే ఎన్నుకున్న ఓ చిన్న దీవి మీద ప్రేల్చింది. ఆ దీవి ఉనికి ఎవరికీ తెలియదను కోవడంలో మనదేశంలోని ప్రముఖులు కొందరు పొరబాటు చేశారు. వారు యుద్ధప్రమాదాన్నుంచి తప్పించుకునేందుకు నిన్నరాత్రి ఆ దీవికి ప్రయాణమై వెళ్ళి అక్కడ బాంబుప్రేలడానికి కొన్ని గంటలుమాత్రమే ముందుగా ఆదీవి చేరినట్లు విశ్వసనీయమైన వార్తలు అందాయి. వారంతా అక్కడ విచిత్రమైన ఆ బాంబుకు ఆహుతి అయిపోయారు.”

మాలిని సుదర్శన రావును చూచింది. సుదర్శనరావు తల వంచుకున్నాడు. “—ఆ బాంబును చివరిక్షణంలో ప్రేల్చడానికి కారణం బహుశా దాని విశేషాలు ఇతరదేశాలు తెలుసుకుని వాటిని ఏవిధంగానూ ఉపయోగించుకునే అవకాశం కలుగకుండా చెయ్యడానికే అయి ఉంటుంది. కానీ భగవచ్ఛిద్విలాసం ఎవరు తెలుసుకోగలరు? ఆ బాంబు విశేషాలు అది ప్రేల్చిన దేశానికే తెలీలేదు! బహుశా ఈ బాంబు ఆ దీవిపై ప్రేలిన ఫలితంగా నేమో రాకెట్లన్నీ తమశక్తిని కోల్పోయాయి.

“యుద్ధోన్మాద దేశాలు ప్రేల్చిన ఒక్క రాకెట్టూ తమ గమ్యస్థానాన్ని చేరకపోవడం అలా ఉంచి తమ దేశపు పొలిమేరలు దాటకుండా క్రిందపడి తాము మోస్తున్న బాంబుల్ని తమ దేశాలమీదే ప్రేల్చివేశాయి. ఫలితంగా ఆయా దేశాలన్నీ నామరూపాల్లేకుండా నాశనంఅయాయి. ఎవరిమీదా రాకెట్ల సహాయంతో బాంబులు పడేసే ఏర్పాట్లు చేసుకోని మన దేశమూ, మరి కొన్ని తటస్థదేశాలూ ఈ ఉపద్రవానికి గురికాలేదు. కాని ఈ రాకెట్లే అనుకున్నట్లు ప్రయాణంచేసిఉంటే మనదేశం కూడా వీటి పాటుకు ఆహుతి కావలసి ఉండేది. ఈ సమాచారాన్ని మన శాస్త్రజ్ఞుల అంచనాలమేరకు మీకందజేస్తున్నాం. కొద్దిరోజుల్లో ఈవార్తలు ధ్రువపరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాతావరణం చాలా అనకూలంగా ఉండటంచేత ఏదేశం ఏమైందీ తెలుసుకోగల ఏ సాధనాలూ ప్రస్తుతం పనిచెయ్యటం లేదు. అందుచేత పూర్తి వివరాలు అందివ్వడానికి రోజులూ, వారాలూ, బహుశా నెలలు కూడా పట్టవచ్చు.”


**ఆంధ్రప్రభ**
**సచిత్ర వారపత్రిక**
**చందాదారులకు**
**విజ్ఞప్తి!**

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కొరకు చందా పంపేవారు ఈ దిగువ పేర్కొన్న అంశాలు పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాము:

1. చందా పంపేటప్పుడు మని ఆర్డర్ కూపనులో కాని, ఉత్తరంలో కాని తమకు ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక పంపాలని స్పష్టంగా వ్రాయాలి.

2. పాత చందాదారులు తమ చందా సంఖ్య ఉదాహరించాలి.

3. ఎంతకాలం పంపవలసినది స్పష్టంగా వ్రాయాలి.

4. గ్రామం పేరు, పోస్ట్ ఆఫీను, ఏతీరుమీదుగా పంపవలసినది (అవసరమైన సందర్భాలలో), తాలూకా, జిల్లా మున్నగు వివరాలు అన్నీ స్పష్టంగా వ్రాయాలి.

5. చందా మొత్తం ‘మేనేజర్, ఆంధ్రప్రభ లిమిటెడ్, చిత్తూరు, ఆంధ్ర ప్రదేశ్’ చిరునామాకు పంపాలి.

**సాలు చందా 13 రూ.**
**6 నెలలకు రు. 6-50 న.పై.**
**3 నెలలకు రు. 3-25 న.పై.**

సదా చందాదారుల సహకారం ఆశిస్తున్నాము.

మేనేజరు.


ఉరుములూ, మెరుపులూ ఎక్కువైనాయి. రేడియోలోంచి ఇంక ఏమీ మాటలు వినిపించ లేదు, వికృతమైన శబ్దాలు కొన్నితప్ప.

“ఏ సాధనాలూ పనిచెయ్యక పోయినా మన ఈ రేడియో పనిచేస్తోందే!” అంది మాలిని.

రేడియోలోంచి అట్టహాసంగా నవ్వులాంటి దోటి వినిపించింది.

“అదిగో దేవుడు నవ్వుతున్నాడు” అంది మాలిని నిర్మలంగా చూస్తూ.

“అవును. ఆఖరినవ్వు అతడే నవ్వుతాడు ఎప్పుడూను” అన్నాడు సుదర్శనరావు. ★